**పూ**ణే స్టేషన్‌లో సూట్‌కేస్‌తో దిగి ఇటూ అటూ చూశాడు సుధాకర్. వెలుపలికి దారి ఎటో తేల్చుకొని ముందడుగు వేశాడు. రైలు రాగానే వందలాది జనం పరుగులకు, తోపుళ్లకు, కేకలకు, సామాను బండ్లకు, అమ్మకాల అరుపులకు అలవాటుపడిన తనకు ఈ స్టేషన్ చాలా ప్రశాంతంగా కనిపించింది. దిగిన జనం కూడా ఎక్కువమంది లేరు. టికెట్ కలెక్టర్‌కు టికెట్ ఇవ్వటానికి, ఈ జేబు, ఆ జేబు తడుముకున్నాడు.

అతడేమో కళ్లజోడులో నుండి తననే తీవ్రంగా చూస్తున్నాడు. టిక్కెట్ లేని బాపతని ఎక్కడనుకుంటాడోనని మరీ నెర్వస్‌గా ఫీలయ్యాడు. సుధాకర్ చివరకు పర్స్‌లో రిజర్వేషన్ పేపరు దొరికింది. అది అందించి మొహమాటంగా నవ్వాడు.

# టెస్ట్

జె. భాగ్యలక్ష్మి

ఒకడుగు ఇవతలకి వేశాడో లేదో "సుధాకర్" అని పిలిచినట్లయింది. ఆశ్చర్యపోతూ వెనక్కి తిరిగి చూశాడు. టి.సి. తనను పిలుస్తున్నట్టుంది. ఏం పొరపాటు జరిగిందోనని తడబడ్డాడు.

"సుధాకర్ టిక్కెట్టు ఏదీ?" అవతలి అతను నవ్వుతున్నట్టే అడుగుతున్నాడు.

"ఎక్కడో ఉంది కాని సమయానికి కనిపించలేదు" క్షమాపణ చెప్పుకొంటున్న ధోరణిలో అన్నాడు. మళ్లీ ఒకసారి జేబులు తడుముకున్నాడు. ఈసారి నోట్ల మధ్య అది దర్శనమిచ్చింది.

"అంత కేర్‌లెస్ అయితే ఎలా ఎదురుగా ఎవరున్నారో కూడా గుర్తించకుండా."

టి.సి. అని తెలుస్తూనే ఉంది కదా! ఇంకా గుర్తించటమేమిటి నా మొఖం అని మనసులోనే విసుక్కొంటూ, "చూడండి మిస్టర్..."

"నేను చూశాను. నువ్వే చూడటం లేదు" అన్నాడు టి.సి. తెలుగులో.



సుధాకర్ కళ్లు విప్పార్చుకు చూశాడు. టి.సి. కళ్లజోడు తీసి తుడిచి మళ్లీ పెట్టుకొన్నాడు.

"అరే! దివాకర్! నువ్వా! ఎన్నేళ్లయింది! గుర్తుపట్టలేకపోయాను."

"ఎలా గుర్తుపట్టావు? సూర్యుడొస్తే చంద్రుడు పారిపోతాడు కదా!"

"అలా ఏం లేదు. సూర్యచంద్రులు కలిసి కూడా కనిపిస్తుంటారు. మన సంగతే చూడు. దివాకర్, సుధాకర్‌లు ఇద్దరూ కాలేజీలో కలిసి చదువుకొన్నారు కదా!"

"థాంక్ గాడ్! గుర్తుతెచ్చుకొన్నావు."

"కాలేజీ వదిలాక మనిద్దరం కలుసుకోనే లేదు. పన్నెండేళ్లకు, మళ్లీ ఇలాగా... నీకు ఆ కళ్లజోడు లేకుంటే గుర్తుపట్టేవాడిని."

"నీవు నల్లకళ్లజోడు పెట్టుకొన్నా నేనెలా గుర్తుపట్టాను?"

"దొంగ ప్రయాణీకులను పట్టి అలవాటుపడి ఉంటాయి నీ కళ్లు. కాకపోయినా రిజర్వేషన్ స్లిప్‌లో పేరు చూసుంటావు."

దివాకర్ నవ్వాడు. "ఎవరింటికి వెళ్తున్నావు? ఎక్కడ దిగుతున్నావు? నేను వచ్చి కలుసుకుంటాను. ఇంకో రెండు గంటల్లో నా డ్యూటీ అయిపోతుంది."

సుధాకర్ తటపటాయిస్తూ నిలబడ్డాడు. "ఏదైనా చిన్న హోటల్లో దిగాలని చూస్తున్నాను. జిల్లా అధికారులను కొందరిని చూస్తున్నాను. జిల్లా అధికారులను కొందరిని కలుసుకోవాలి. అది రేపనుకో. ఈ ఊరు కొత్త. ఎక్కడ "బోర్డింగ్, లాడ్జింగ్" అని బోర్డు కనిపిస్తే అక్కడ దిగుదామనుకొంటున్నా."

"బలేవాడివే. ఒక నిముషముండు." అని దివాకర్ ఆ ప్రక్కనున్న స్టేషన్ మాస్టర్ గదిలోకి వెళ్లి వచ్చాడు. ఎదురుగా ఉన్న కూలీని పిలిచి "ఈ సూట్‌కేసు తీసుకో" అన్నాడు.

"ఎక్కడికి దివాకర్?"

"నువ్వు ఈ ఊరికి కొత్త. ఇది ఇప్పుడు మా ఊరే. నేనిక్కడే ఉన్నాను గనుక దగ్గరలోనే మంచి వసతి ఉన్న హోటలుంది. స్టేషనుకి, బజారుకి అన్నిటికీ సెంట్రల్ పాయింట్. అక్కడ నిన్ను దింపి వస్తాను. నా డ్యూటీ పూర్తయ్యాక వచ్చి నిన్ను మా ఇంటికి తీసుకెళ్తాను."

"ఎందుకు శ్రమ దివాకర్."

"శ్రమేమిటి? ఒకచోట చదువుకొన్నవాళ్లం. స్నేహితులం. ఒకనాటి గురుకులం సంగతే చూడు. వాళ్లు జీవితాంతం ఆ సంబంధం పాటించేవారు. ఒకరినొకరు తోడబుట్టిన వాళ్లగానే అనుకొనేవారు. ఇప్పుడు వందలాది మందితో



**ఈ జంటా విడిపోతూంది!**

ఎనిమిదేళ్లుగా ప్రేమికుల జీవితం గడిపిన లారాదత్త, ఆమె బాయ్ ఫ్రెండ్ కెల్లీడోర్జీ విడిపోతున్నారట. కెరీర్ ధ్యాసలో పడి అవుట్ డోర్ షూటింగులకు విదేశాలకు సైతం వెళుతున్న లార, ప్రస్తుతం తన దృష్టి కేవలం కెరీర్ మీదే వుందనీ, ఎనిమిదేళ్ల పాటు సంతోషప్రదమైన జీవితం గడిపిందనీ, తన ధ్యాసలో పడి కెల్లీ జీవితం పాడు కావటం ఇష్టం లేదు కనుకనే విడిపోతున్నామనీ ప్రకటించింది. అంతే కానీ మరో నటి ప్రీతిజింటా మోహంలో పడి తన బాయ్ ఫ్రెండ్ తనను వదులుకోలేదని లార అంటున్నది. పైగా కాలమే ఎంతటి గాయాన్నైనా మాన్పుతుందని కూడా చెప్పింది. ధైర్యం గల పిల్లే!



అది కుదరదనుకో. చివరకు పేర్లు కూడా గుర్తులేని స్థితికి చేరుకొన్నాం. పద." కూలీతో "తరుణ" హోటలు పేరు చెప్పాడు దివాకర్.

అన్నట్టుగానే మరో రెండు గంటలకు అంటే సాయంత్రం నాలుగు గంటలకు 'తరుణ'కు వచ్చాడు దివాకర్. "గదీ అదీ బాగానే ఉందా? భోంచేసి రెస్ట్ తీసుకొన్నావా?" అని ఫ్రెండును పలకరించాడు. అప్పుడే లేచి మొహం కడుక్కొని ఫ్రెష్‌గా ఉన్నాడు సుధాకర్. బెడ్‌పైన ఏవో కాగితాలు, పుస్తకాలు పడి ఉన్నాయి.

"ఏమిటి తెగ చదివేస్తున్నట్టున్నావు?"

"ఏవో నా పనికి సంబంధించిన కాగితాలు."

వాటిని సర్ది టేబిల్ మీదపెడ్తూ సమాధానం చెప్పాడు సుధాకర్.

"ఏ వూళ్లో ఉన్నావు? ఎక్కడ పని చేస్తున్నావు?" అని అడిగాడు దివాకర్.

"అనంతపూర్‌లో ఉన్నాను. ఒక యన్.జి.ఓ.తో పనిచేస్తున్నాను."

"వెరీ గుడ్. సమాజసేవ అన్నమాట."

"సమాజ సేవే. అందులోనే బతుకుతెరువు కూడా."

"నీవు బి.ఏ. తర్వాత చదవలేదా? నేనూ అంతే. పరీక్షా అదీ రాసి రైల్వే సర్వీసులోకి రాగలిగాను. పెద్ద పెద్ద ఆశలేమీ లేవు కదా! ఉన్నదానితోనే తృప్తి."

"అదృష్టవంతుడివి. గవర్నమెంటు ఉద్యోగం. సెక్యూరిటీ అన్నీ బాగానే ఉన్నాయి. నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశానుగానీ క్లాసు రాలేదు. ఇక్కడా అక్కడా టెంపరరీగా చేసి వెయ్యికి, పన్నెండువందలకు జీవితం గడుపుకోలేక సతమతమవుతుంటే నాకు తెలిసినాయన ఒక యన్.జి.ఓ.కు పరిచయం చేశారు. పెద్ద సంస్థే. స్టాఫ్ కూడా బాగానే ఉన్నారు. ఐదారు పల్లెల్లో పనులు చేపట్టారు. ఫండ్స్ బాగానే ఉన్నాయి. ఫారిన్ నుండి కూడా వస్తాయి. ఇంకా ఎక్స్‌పాండ్ అవుతుంది. నాకూ నెలకు ఐదువేలదాకా ఇస్తారు. టూర్‌లకు, మీటింగులకు, కాన్ఫరెన్సులకు వెళ్లినప్పుడు అలవెన్సులూ అవీ బాగానే ఇస్తారు. డిప్యూటీ డైరెక్టర్ అని పేరు కూడా గొప్పగానే ఉంది," అంటూ నవ్వాడు సుధాకర్.

"సంతోషం. ఇన్నాళ్లకు కలుసుకోవటం, కష్టసుఖాలు చెప్పుకోటం ఎంత హాయిగా ఉందో, పద ఇంటికి వెళ్దాం. ఈ రాత్రికి అక్కడే భోంచెయ్యాలి," అంటూ మిత్రుని లేవదీశాడు దివాకర్. ఇద్దరూ రైల్వే క్వార్టర్స్ చేరుకొన్నారు. ఇల్లు చిన్నదయినా అన్నీ సౌకర్యంగానే ఉన్నాయి. స్టేషన్‌కు పెద్దదూరమేమీ కాదు.

"ఊరు చాలా బాగున్నట్టుంది. మామూలుగా ఉండే రద్దీ, హడావిడి, ఆఖరికి దుమ్మూ, ధూళి చెత్తా చెదారం అంతా తక్కువగానే ఉన్నాయి." అన్నాడు సుధాకర్.

"ఇది చాలా మంచి ఊరు. చాలామంది రిటైర్ అయ్యాక వచ్చి ఇక్కడే సెటిల్ అవుతారు. నేను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకోవాలనుకొంటున్నాను."

"నీకింకా ఎంతో సర్వీసుంది. ఏ ఏ ఊరికి ట్రాన్స్‌ఫర్ అవుతావో ఎలా తెలుసు? అప్పుడే సెటిల్ అవటం గురించి ఆలోచిస్తున్నావు?" అని అడిగాడు సుధాకర్.

దివాకర్ నవ్వాడు కాని మాట్లాడలేదు. ఫ్యాన్ స్పీడు పెంచి, టి.వి. ఆన్‌చేసి, ఒక పత్రిక స్నేహితునిముందు పెట్టి "కూర్చో, ఇప్పుడే వస్తా" అని లోపలికి వెళ్లాడు.

టి.వి. ఛానెల్స్ తిప్పి, తిప్పి మరాఠీ, హిందీ ఛానెల్స్ కాదనుకొని 'డిస్కవరీ' చూడటం మొదలు పెట్టాడు సుధాకర్. ఎప్పుడు కునుకు పట్టిందో కూడా తెలీలేదు. దివాకర్ గొంతు విని ఉలికిపడ్డాడు.

"ఏమిటి చూస్తున్నావు? డిస్కవరీనా! వైల్డ్ లైఫ్ ప్రొగ్రాములంటే నాకెంతో ఇష్టం. మా ఆవిడకు, మా అబ్బాయికి కూడా చాలా ఇష్టమే. కానీ స్టార్ మువీలంటే కూడా ఇష్టమే," అన్నాడు దివాకర్ ట్రే టేబిల్ మీద పెట్టూ. ట్రేలో టీ, బిస్కెట్లతోపాటు అటుకుల మిక్స్‌చర్ ఉంది. దివాకర్ యూనిఫారం మార్చుకొని తెల్లటి పైజమా కుర్తాలో ఉన్నాడు. స్నానం చేశాడేమో చాలా రిలాక్సుడుగా ఉన్నాడు.


"టీ తీసుకో. నేనెలా చేశానో చెప్పు. ఏలక్కాయి వేశాను. నీకిష్టమే కదా. ఈ మిక్స్‌చరుంది చూశావూ. ఇది పూనాలో ప్రసిద్ధి. ఆ మాటకొస్తే మొత్తం మహారాష్ట్రలోనే దీనికి పేరుంది. తియ్యి తియ్యిగా, కారంకారంగా, ఉప్ప ఉప్పగా, డ్రై ఫ్రూట్స్‌తో దీని రుచే వేరు. తిని చూడు. నీకే తెలుస్తుంది."

"ఇంట్లో ఎవరూ లేరా? నీవే టీ పెట్టావా?"

"టీ మాత్రమేనేమిటి? ఈ రాత్రికి వంటకూడా నాదే. భయపడకు. బాగానే చేస్తాను. ఇప్పుడన్నీ రెడీమేడ్ దొరుకున్నాయి కదా. ఎమర్జన్సీ కోసం అవి వాడతాం. మా ఆవిడయితే అన్నీ ఫ్రెష్‌గా చేయాలంటుంది."

"ఆవిడ లేరా?"

"తను కాలేజీలో టీచ్ చేస్తోంది కదా. ఈరోజు అటునుండి అలాగే మా బాబీ స్కూలుకు వెళ్తుంది. పేరెంట్స్ డే. రావటం కొంచెం



**ప్రియురాలు పిలిచె...**

కెనడాలో స్టేజీ షోలిస్తున్న ప్రేయసి తనేదో ఇబ్బందిలో వుందంటే, రాత్రింబవళ్లు పని చేసి, తన షూటింగులన్నటినీ ముగించేసుకుని, తక్షణం అక్కడికి బయలుదేరాట్ట ది గ్రేట్ లవర్ బాయ్ జాన్ అబ్రహాం. మరలా తన కోసం చేయగలడు కనుకే గొడవలొచ్చినా బిపాశాబసు సర్దుకుపోతున్నదని బాలీవుడ్ జనం గుసగుసలు పోతున్నారు.

ఆలస్యమవుతుంది. ఈ లోపుగా వంట కార్యక్రమం నేను ముగిస్తాను" అని నవ్వుతూ చెప్పాడు దివాకర్.

సుధాకర్‌కు నమ్మబుద్ధి కాలేదు. కాలేజీ రోజుల్లో కూడా దివాకర్‌తో గొప్ప స్నేహమేమీ లేదు. అసలు దివాకర్ ఎవరితో మాట్లాడే వాడే కాదు. నలుగురు కలిసి మాట్లాడుతున్నా వింటూ కూర్చునే వాడే గానీ నోరు మెదిపేవాడు కాదు. కంపల్సరీ అటెండెన్స్ కోసం గాక గేమ్స్ కూడా ఎక్కువ ఆడినట్టు లేదు. తానొక పల్లెటూరి వాడని అందరూ అనుకొనేవారు. పైగా పుస్తకాల పురుగు. అతనిలో ఇంత మాటకారితనం ఎలా వచ్చిందో! పైగా ఇల్లు సర్దడాలు, వంటలు... ఇవన్నీ తనకు బోధపడేవి కావు. ఫారిన్‌లో ఇలా ఉంటుందని విన్నాడు కాని ఇది ఇండియా కదా! మన పద్ధతులు మనవి. మన మర్యాదలు మనవి. తన భార్య మాధవి కూడా స్కూలు టీచరు. ఎంతో పని. టెస్ట్ పేపర్లు, ఎక్సర్‌సైజులు, కంపోజిషన్లు అన్నీ ఇంటికి తెచ్చికూడా దిద్దుతూ ఉంటుంది. స్కూలు పాఠాలకు తయారవుతూ ఉంటుంది. ఒకనాడైనా తనని మంచినీళ్లివ్వమని అడిగే సాహసం చేసిందా? జ్వరమో, తలనొప్పో వస్తే ఆ సంగతి వేరు. అక్కడ ఏ ఇరుగమ్మో, పొరుగమ్మో పలుకుతారు కూడా. ఇల్లయినా, ఆఫీసయినా మ పొజిషన్ మనం నిలుపుకోవాలి. ఒకసారి అలుసిస్తే అంతే కథ.

"ఎలా ఉంది?" దివాకర్ అడిగాడు.

సుధాకర్ ఉలికిపడ్డాడు. "ఏమిటి?"

"మిక్స్‌చరోయ్. ఇక నీ విషయాలు చెప్పు. మీ సంస్థ ఏమేమి పనులు చేస్తుంది? ఇక్కడ ఎవరిని కలుసుకోవాలి? నాలుగురోజులు ఆగావంటే దగ్గరే పంచగని. చాలా అందమైన, ప్రశాంతమైన స్థలం. ఆ తర్వాత మహాబలేశ్వర్. హిల్ రిసార్ట్స్ అనుకో. వాస్తవానికి ఇవన్నీ పల్లెలే. మహాబలేశ్వర్‌లో పాతకాలం దేవాలయాలున్నాయి. కొండమీదనుండి ఒక కోట కూడా కనిపిస్తుంది. ఎటునుంచి చూసినా ప్రకృతి సౌందర్యమే. అక్కడ స్ట్రా బెర్రీలు బాగా పండుతాయి. ఇవన్నీ నువ్వు చూసుకొని వెళ్లొచ్చు." దివాకర్ ఉత్సాహంగా చెబుతున్నాడు. వీడికి జీవితంలో ఇంత ఆనందం ఎలా దొరికింది, ఊటలా ఇంతగా ఉబుకుతూనే ఉంది అన్నట్టు అబ్బురంగా చూస్తున్నాడు సుధాకర్.

"ఏమోయ్, ఏమీ చెప్పవు?"

"కుదరదులే దివాకర్. మరోసారి వచ్చినప్పుడు చూస్తాను. మా సంస్థ ఎక్కువగా వాటర్ షెడ్‌కు సంబంధించి, నీళ్లు నిలువ చేయటం గురించి పనిచేస్తోంది. పిల్లలకు, పెద్దలకు చదువు చెప్పటం, ఆరోగ్య సూత్రాలు నేర్పటం వంటివి కూడా చేస్తోంది. తల్లిదండ్రులు పనిలోకి, పొలాల్లోకి వెళ్తే వాళ్ల పిల్లలను చూసుకొనే కేంద్రాలు కూడా పెట్టింది. ఈ మధ్య మరింతగా వాటర్ షెడ్ కోసం పనిచేస్తోంది. అనంతపురం ప్రాంతమంతా నీటికరువే కదా! వానలుండవు. పంటలుండవు. వానలు రావటానికి, నీటికొరత తీర్చడానికి, వచ్చిన వాననీళ్లు కాపాడుకోటానికి, ఉన్నబావులు, చెరువుల్లో నీటిమట్టం పెరగటానికి ఈ వాటర్ షెడ్ పనులు జరుగుతున్నాయి. ప్రారంభంలో పదహారువందల హెక్టార్ల ప్రాంతం తీసుకొని అభివృద్ధి చేసేవారట. ఇప్పుడు నాలుగువందల హెక్టార్ల కీలక ప్రాంతాన్ని ఎన్నుకొంటున్నారు. ఇక్కడ కాలువలు తవ్వటం, గట్లు వేయటం, మొక్కలు నాటటం, చిన్న చిన్న ఆనకట్టలు కట్టడంవంటి పనులెన్నో జరుగుతాయి. వీటన్నిటికోసం మా సంస్థ పనిచేస్తోంది."

"చాలా మంచిపనే. మొత్తం దేశంలోనే ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. అమాటకొస్తే ప్రపంచంలోనే దీనిపై దృష్టి సాగిస్తున్నారు కదా."

"అవును. ఈ సంవత్సరాన్ని తాజా నీటి సంవత్సరమంటున్నారు. అయినా మా శ్రమకు తగిన ఫలితం దొరకటం లేదు. ముఖ్యంగా వర్షాలు లేవు. వర్షాలుంటే కదా నీళ్లు

నిలువచేసేది. మహారాష్ట్రలో ఈపని బాగా జరిగిందని వింటుంటాం. అందుకే అది చూద్దామని వచ్చాను. ఈ సందర్భంలో 'రాలేగావ్ సిద్ధి' అనే గ్రామాన్ని, అన్నా హజారే అన్న వ్యక్తిని గొప్పగా చెప్పుకొంటారు. ఎడారిలాంటి ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చారట. ఈ టెక్నికల్ విషయాలు ఇక్కడ అధికార్లతో మాట్లాడి, వివరాలు తెలుసుకొని రిపోర్ట్ తయారు చెయ్యాలి. ఆ తర్వాత మా సంస్థ ఛైర్మన్, డైరక్టర్ ఇద్దరు ముగ్గురు సభ్యులు కూడా ఈ ప్రదేశాలన్నీ చూస్తాం."

"చాలా ఆనందంగా ఉంది సుధాకర్ ఇవన్నీ వింటూంటే. నీ కుటుంబ విషయాలు చెప్పు. ఎవరెవరున్నారు? ఏం చేస్తుంటారు?" సుధాకర్ నిట్టూర్చాడు. "ఏదో లాక్కొస్తున్నాంలే. మా ఆవిడ స్కూలు టీచరు. నాది ఇటువంటి ఉద్యోగం. నీడపట్టున ఉండే పనిలేదు. మాకు ఒక మైనస్. అంటే ఒక కూతురు. రెండోతరగతి చదువుతోంది. ఇంటి బాధ్యతలన్నీ మా ఆవిడే చూసుకొంటుంది."

"ఇంత డల్‌గా మాట్లాడుతున్నావే? కాలేజి రోజుల్లో నువ్వే అన్నింట్లో ముందు ఉండేవాడివి. స్టూడెంట్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ నీవే. ఇప్పుడేమో రొటీన్‌గా చెప్పుకొస్తున్నావు కథ. చివరకు కూతుర్ని కూడా మైనస్ అని అంటున్నావు. ఇదేం న్యాయం?"

"ఆ రోజులు వేరు దివాకర్. బరువు బాధ్యతలు లేని రోజులు. నువ్వు మాత్రం! ఎలా ఉండేవాడివి. ఇప్పుడెలా మారావు?" దివాకరునే ఎదురు ప్రశ్న అడిగాడు సుధాకర్.

"నేను ఇంతలా జీవితంలోని ప్రతిక్షణాన్ని పాజిటివ్‌గా, సంతోషంగా తీసుకోటానికి చాలావరకు నా భార్యే కారణం. తను నా అదృష్టం కొద్దీ నా జీవితంలోకి వచ్చింది. నా దృక్పథాన్ని, నా అభిరుచులను అన్నింటినీ ఉన్నతమార్గాల వైపు మళ్లించింది తనే. తన ప్రపంచం చాలా విస్తారం."

సుధాకర్ మౌనంగా వింటున్నాడు. ఆడవాళ్ల ప్రపంచం విస్తారమేమిటి నా మొహం అనుకొన్నాడు. మగవాళ్లకున్న స్వేచ్ఛ, అందుబాటు వాళ్లకెక్కడిది? మహా అంటే పుస్తకాలు చదువుతారు. చాలావరకు ప్రేమకథలు. లేదా ఫ్యాషన్ మ్యాగజైనులు చూస్తారు. దానితో ప్రపంచం తెలిసి పోతుందా?

"నీ గురించి చెప్పలేదు, సుధాకర్" దివాకర్ హెచ్చరించాడు.

సుధాకర్ నిట్టూర్చాడు. "నీవన్నట్టు కాలేజీ రోజుల్లో కలర్‌ఫుల్‌గానే ఉన్నాను. నేనూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ రోజుల్లో ఒకరిని ప్రేమించాను. అసలు ఆమె నాకు దగ్గరయింది. నాకు కావలసినంత చాయిస్ ఉండేది. నా అవుట్‌గోయింగ్ నేచర్ నీకు తెలుసు కదా. కాని ఈమె వైపే మొగ్గు చూపాను. చక్కగా మాట్లాడేది. తన మాటల్లోనే చెప్పలేనంత ఆకర్షణ. ఎప్పుడూ నవ్వుతూ ఉండేది. సరదాగా సినిమాలకు, ఫంక్షన్లకు, పిక్నిక్కులకు వెళ్లేవాళ్లం. బాగా దగ్గరయ్యాం. ఎన్నో విషయాలు చర్చించుకొనేవాళ్లం. మంచీ చెడూ మాట్లాడుకునే వాళ్లం. పెళ్లిదాకా వచ్చింది కాని తనకు తానే నాకు దూరమయింది. మా మధ్య స్నేహం గాని, ప్రేమగాని, మరే బంధంగాని లేదని గట్టిగా చెప్పి వెళ్లిపోయింది. మొదట్లో బాధపడ్డాను కాని ఆడదానికి తనకే అంత పౌరుషముంటే నాకెంత ఉండాలి అని తనను కలలో కూడా తలచుకోవటం మానేశాను," సుధాకర్ తలఎగరేసి నవ్వాడు.

## సల్మాన్ కథ ఆధారమట..!

బాలీవుడ్ నిర్మాత సునీల్ మన్‌చందా ఓ చిత్రం తీయబోతున్నాడు. అది హీరో సల్మాన్ ఖాన్ విషాదప్రేమగాథ ఆధారంగా తీస్తున్నాడని చెప్పుకుంటున్నారు. "తమిళచిత్రం 'సేతు' దీనికి ఆధారం. తమిళనాడులోని ఓ యువకుడు ప్రేమలో పడిపోయి తొందరపాటుతో జీవితాన్ని అంతం చేసుకున్నాడు. ఆ కథే కానీ మరోటి కానే కాదు" అంటున్నాడు. "అయినా సల్మాన్‌కు ఆ గతి పట్టదులే!" అని అభిమానులు కోపం వ్యక్తం చేస్తున్నారు.



దివాకర్ కాస్త ఆలోచించి, "ఏ కారణం లేకుండానే తను ఆ బంధం వదిలించుకొందా" అని అడిగాడు.

"పదేళ్లకు పైనయింది. కానీ ఆనాటి తన కోపం తలుచుకొంటే ఇప్పటికీ నా ఒళ్లు జలదరిస్తుంది. ఇంతకూ నా తప్పేమిటి? సరదాగా కబుర్లు చెప్పుకొంటున్నప్పుడు నా ఫ్రెండ్సుకు తన ఉత్తరాలు, గ్రీటింగుకార్డ్సు, గిఫ్ట్స్ చూపించడం, మా ప్రైవేటు సంభాషణల గురించి చెప్పటం. ఈ విషయం తెలిసి ఆమె ఎలా మండిపడిందో! "ప్రేమ అనేది ఒక ట్రస్టు. ఒక విశ్వాసం. గుండెల్లో పదిలంగా దాచుకోవలసింది. దానిని అడ్వర్టయిజుమెంటులా అందరికీ తెలియజేయటం హీనం. దట్ అమౌంట్స్ టు బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్. తక్కినవాళ్ల దృష్టిలో నన్ను పలచన చేసి వారి ప్రైవేటు కామెంట్సుకు నన్ను గురి చెయ్యటం హీనాతిహీనం. ఇప్పుడు వాళ్లు నన్ను ఏ దృష్టితో చూస్తారో నీకు తెలుసా? ప్రేమవలన తెలియని నీకు జీవితం విలువ మాత్రం ఏం తెలుసు? ఇక ఎన్నటికీ నన్ను చూడటానికిగాని, మాట్లాడటానికి గాని ప్రయత్నించకు. ఎవ్రీథింగ్ ఈజ్ ఓవర్ బిట్వీన్ అజ్. ఈనాటినుండి నీవు నాకు అపరిచితుడివి," అంటూ మండుతున్న కళ్లనుండి జలజలకారే కన్నీళ్లయినా తుడుచుకోకుండా తను వెళ్లిపోయింది. అదే మంజులత శపథం". "ట్రస్ట్ అన్నది జీవితంలో అడుగడుగునా అవసరమే కదా సుధాకర్" అన్నాడు దివాకర్.

అప్పుడే భళ్లున తలుపుతెరుచుకుంది. దివాకర్ భార్య, కొడుకు వచ్చారు. ఆవిడ నవ్వుతూ "ఎవరో గెస్టులున్నట్టున్నారే" అంటూ సుధాకర్‌వైపు తిరిగింది. "ఈయన నా కాలేజీ ఫ్రెండు సుధాకర్" అన్నాడు దివాకర్ పరిచయం చేస్తున్నట్టు.

"హలో బాగున్నారా?" అని అతనిని పలకరించింది. "దివా, సుధాకర్ నాకు కూడా యం.ఏ.లో క్లాస్‌మేట్. ఈయనెవరో నేనిదివరకే చెప్పాను కదా!"

దివాకర్ తెలుసన్నట్టు తల ఊపాడు.

"మేము..."

"నాకన్నీ తెలుసు మంజూ. ఎవరి అదృష్టం వారిది. అందుకే అంటారు పెళ్లిళ్లు స్వర్గంలోనే జరుగుతాయని. మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్. వాట్ డు యు సే సుధాకర్" అన్నాడు దివాకర్ చిరునవ్వుతో. ■